# FORMATIVE ASSESSMENT - I (T.S)

10B

● CCE MODEL ●

**సిలబస్**

1. దానశీలము
2. ఎవరి భాష వాళ్ళకు వినసొంపు
3. వీర తెలంగాణ

(ఉపవాచకం) బాలకాండం

**తెలుగు** **తరగతి - 10**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | లఘుపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. అవగాహన - ప్రతిస్పందన :**

అ) కింది పేరాను చదివి దిగువనిచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి. **4 X 1 = 4 మా**

మిథిలానగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామలక్ష్మణులు. అక్కడ ఒక ఆశ్రమాన్ని చూశాడు రాముడు. అది పాతదైనా అందంగా అగుపిస్తున్నది. కానీ జనసంచారమే లేదు. 'ఏమిటీ చిత్రమ'ని అడిగాడు రాముడు. అది గౌతమమహర్షి ఆశ్రమమని, ఆ కథనంతా వివరించాడు విశ్వామిత్రుడు. మహాతపస్సంపన్నుడైన గౌతమమహర్షి తన భార్య అయిన అహల్యతో ఈ ఆశ్రమంలో ఉండేవాడు. ఒకానొక సందర్భంలో అహల్య అపరాధం చేసిందని భావించి ఆగ్రహోదగ్రుడయ్యాడు గౌతముడు. వేలసంవత్సరాలు అన్నపానాదులు లేక వాయువునే ఆహారంగా తీసుకుంటూ ఆశ్రమంలో బూడిదలో పడి ఉండమని ఆమెను శపించాడు. ఎవ్వరికీ కనబడకుండా ఉంటావన్నాడు. రాముని రాకతో శాపవిముక్తి కలిగి నిజరూపాన్ని పొందుతావన్నాడు. 'రామా ! గౌతమాశ్రమంలో కాలుమోపి అహల్యకు శాపవిముక్తి కలిగించు' అని విశ్వామిత్రుడు ఆజ్ఞాపించాడు.

మట్టి బూడిద ఆవరించి ఉండి కఠోరదీక్షలో ఉన్న అహల్య పొగకమ్ముకొన్న అగ్నితేజస్సులా ఉంది. ఆ మహాపతివ్రతను రాముడు చూశాడు. రాముడి దర్శనంతో ఆమెకు శాపవిముక్తి కలిగింది. అహల్యాగౌతములు రాముణ్ణి యథావిధిగా గౌరవించారు. వారి సత్కారాలందుకొని రాముడు విశ్వామిత్రుని వెంట లక్ష్మణసహితుడై మిథిలానగరానికి బయలుదేరాడు.

ప్రశ్నలు :

1. రాముని సత్కరించినవారెవరు ?
2. అహల్యకు శాపవిముక్తి కలిగించమని రాముని ఎవరు కోరారు ?
3. అహల్యను గౌతముడు ఏమని శపించాడు ?
4. బూడిద ఆవరించి ఉన్న అహల్య ఎలా ఉంది ?

ఆ) కింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి. **1 X 4 = 4 మా**

5. కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే ?
వారేరీ సిరి మూటఁ గట్టుకొని పోవంజాలిరే? భూమిపైఁ
బేరైనం గలదే? శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా!

SRI PUBLICATIONS